# రెండు నాల్కల మనుషులు

లక్ష్మీ భారతీరెడ్డి



ఫోను రింగవుతోంది...

అవతలి వైపు నుండి ఎవరూ ఎత్తకపోయేసరికి ఆమె ఫోను పెట్టేద్దామనుకుంటున్నంతలో -

"హలో...!"

"హలో... ఎవరూ? నాన్నగారా? నేను నాన్నా కీర్తిని... కువైట్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుండి మాట్లాడుతున్నాను. ఎలా ఉన్నారు? అమ్మ బాగుందా? నాన్నా నా ఫ్లయిట్ సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరుతుంది. మిడ్‌నైట్‌కి మద్రాసు చేరుకుంటాను. మీరు, అమ్మా అక్కడికి వచ్చేయండి. అన్నట్టు బావను కూడా తీసుకురండే,... ఉంటాను" చకచకా మాట్లాడేసి ఫోను పెట్టేసింది. కీర్తి.

ఆమెకిప్పుడు చాలా ఆనందంగా ఉంది. నాలుగేళ్ళ సుదీర్ఘ కాలానంతరం ఇల్లు చేరబోతోంది. ఈ నాలుగేళ్ళ వంటరితనపు ఊసులు తన బావ కిరణ్‌తో చెప్పుకోవాలని తహతహలాడుతోంది. అమ్మ చేతి కమ్మని వంట కడుపు నిండా తిని సేద తీరాలనుంది.

కుటుంబ పరిస్థితుల దృష్ట్యా తను అందర్నీ వదిలి కువైట్ రావాల్సొచ్చింది. వచ్చే ముందు బావతో జరిగిన సంభాషణలు గుర్తొచ్చాయి ఆమెకు. "క్షమించు బావా! నిన్నొదిలి వెళ్తున్నాను. నాన్నగారి అనారోగ్యం బొత్తిగా సంపాదన లేకుండా చేసింది. పాపం అమ్మ! ఏనాడూ పొరుగింటిలో చిటికెడు ఉప్పు కూడా బదులు అడిగి ఎరగదు. ఉన్నంతలో సర్దుకుపోతోంది. లేదంటే పస్తుంటామంటుంది. ఈ నేపథ్యంలో కుటుంబాన్ని ఆదుకోవాలి అంటే నేనే ఏదో ఒకటి చేయాలి. అందుకే ఈ కువైట్ ప్రయాణం" జలజలా రాలుతున్న కన్నీళ్ళను తుడుచుకుంటూ అంది కీర్తి.

మనిషికి శ్వాస ఎంత అవసరమో... మనీ కూడా అంతే అవసరం!

"ఛ... ఛ... ఏమిటా ఏడుపు కీర్తి? నీ నిర్ణయాన్ని అభినందిస్తున్నాను. నీ ప్రయాణాన్ని హర్షిస్తున్నాను. చూడు నీకూ ఓ తమ్ముడో, అన్నో ఉండి ఉంటే ఇలాంటి పరిస్థితులలో వాళ్ళు ముందుకు వచ్చేవారు. చేయగలిగింది చేసి ఆసరాగా నిలిచేవారు. కానీ అలాంటి అన్నదమ్ములు నీకు లేరు. నువ్వొక్కర్తివే. ఏదో ఒకటి చేయాల్సిన బాధ్యత నీపై ఉంది. ఆ మాత్రం నేను అర్థం చేసుకోగలను. రిలాక్స్ కీర్తీ!" కీర్తిని ఓదారుస్తూ ఆమెను దగ్గరికి తీసుకుని అన్నాడు కిరణ్.

కీర్తి బావ కిరణ్. ఇద్దరూ కాబోయే దంపతులని పెద్దలు ముద్ర వేశారు ఏనాడో. కీర్తి తండ్రి రాజారావు. తల్లి భాగ్యమ్మ. మధ్యతరగతి కుటుంబాల లిస్టులో వీరి కుటుంబం చేరింది.

ఉండీ లేనట్లు, లేకున్నా ఉన్నట్లుగా గడుపుతూ, ఆశల వంక కన్నెత్తి చూసే ధైర్యం లేనిదే మధ్య తరగతి జీవితం. అవసరాలు ఎన్నో. కానీ పొందగలిగేవి కొన్నే!

రాజారావు అనారోగ్య కారణంగా అతను పనిచేస్తున్న స్టీల్ ఫ్యాక్టరీ యాజమాన్యం అతన్ని ఉద్యోగం నుండి తొలగించింది. కొద్దో గొప్పో ఆదాయం ఆ విధంగా వస్తున్న ఆ కుటుంబం రాజారావు నిరుద్యోగి కావడం వల్ల ఇరుకుల్లో పడింది. ఈ కారణంగానే కీర్తి కుటుంబ బాధ్యతల్ని స్వీకరించాల్సి వచ్చింది.

"యువర్ అటెన్షన్ ప్లీజ్. మిస్ కీర్తి ఎక్కడున్నా వెంటనే కస్టమ్స్ క్లియరెన్స్ కౌంటర్‌లో ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుని ఫ్లయిట్ గేట్ నెం.

## మీ ఇంట్లో చేయదగినవి

❋ పుల్లటి పెరుగులో కొద్దిగా రవ్వ నానబెట్టి అందులో మిగిలిపోయిన అన్నం, కాసిని గోరువెచ్చని నీరు పోసి మిక్సీలో రుబ్బి ఉప్పు, జీలకర్ర వేసి దోసెలలాగా వేసుకుంటే కరకరలాడుతూ రుచిగా ఉంటాయి.

❋ ముత్యాల ఆభరణాలను స్పిరిట్‌లో దూది ముంచి శుభ్రం చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి.

❋ హెయిర్ డై వేసుకునే సమయంలో దుస్తులపై మరకలు అంటినట్లయితే ఆ ప్రదేశంలో పచ్చి ఉల్లిపాయముక్కతో రుద్దినట్లయితే ఫలితం ఉంటుంది.

❋ అరటికాయలు తాజాగా ఉండాలంటే తడి బట్టతో చుట్టి పాలిథిన్ కవర్‌లో పెట్టాలి.

❋ ప్లాస్టిక్ సామాన్లు కొత్తవిగా కన్పించాలంటే వాటిపై కిరోసిన్‌తో రుద్ది డిటర్జెంట్ వేసి కడిగితే ఉపయోగం ఉంటుంది.

❋ ఉల్లిపాయలను త్వరగా వేయించాలంటే అందులో కొంచెం పంచదార చల్లితే సరి, త్వరగా వేగుతాయి.

❋ ప్లాస్టిక్ బక్కెట్‌కు చిల్లు పడితే, పాత టూత్ బ్రెష్‌ను కరిగించి ఆ రంధ్రంపై పెడితే చిల్లు పూడిపోతుంది.

బిస్కెట్స్ ఎక్కువ రోజులపాటు కరకరలాడుతూ ఉండాలంటే, బిస్కెట్స్ బాక్స్‌లో కింద పంచదార చల్లి ఆపై బిస్కెట్స్‌ను ఉంచితే సమస్య తీరిపోతుంది.

22 వద్దకు రావాల్సిందిగా కోరుతున్నాము. మరో అరగంటలో ఫ్లయిట్ టేకాఫ్ కానుంది" అరబ్బీ, ఇంగ్లీషు, హిందీ భాషల్లో ఎయిర్‌పోర్ట్ ఇంటర్‌కం మైక్స్ ధ్వనించాయి. అనౌన్స్‌మెంట్ విన్న కీర్తి ఉలిక్కిపడి రిస్టువాచీ చూసుకుంది.

సమయం సాయంత్రం 5 గంటలు.

త్వరత్వరగా కదిలి ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుని గేట్ నెం. 22 సమీపించి అందులో నుంచి ఫ్లయిట్ లోనికి ప్రవేశిస్తుంటే, ద్వారం వద్ద ఉన్న ఎయిర్ ఇండియా ఎయిర్ హోస్టెస్ "నమస్తే... స్వాగత్" అనడంతో ప్రతినమస్కారం చేసి లోనికి వెళ్ళింది.

అక్కడ మరో ఎయిర్ హోస్టెస్ కీర్తికి ఎదురొచ్చి బోర్డింగ్ కార్డు తీసుకుని సీటు నెంబరు పరిశీలించి, ఆమెను తీసుకెళ్ళి సీటు చూపించింది.

'హమ్మయ్య' అనుకుని కూర్చుంది కీర్తి.

అరగంట తర్వాత ఫ్లయిట్ కదిలింది.

"లేడీస్ అండ్ జెంటిల్మెన్స్. మీ పైలట్ కృష్ణస్వామి మాట్లాడుతున్నాడు. కువైట్ సిటీ నుండి దాదాపు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలో గల మద్రాసుకు చేరడానికి నాలుగు గంటల సమయం పడుతుంది. ప్రయాణ మధ్యలో ఫలహారాలు, భోజనం ఇవ్వబడతాయి. అదనంగా మీకేం కావాల్సొచ్చినా డ్యూటీ ఎయిర్ హోస్టెస్‌ని అడగండి. ఫ్లయిట్ టేకాఫ్, మరియు లేండింగ్ సమయాల్లో సెల్‌ఫోన్స్, ట్రాన్సిస్టర్స్, మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం ఆపగలరు. మీ సీటు పై భాగాన మీకెదురుగా గల నో స్మోకింగ్ సిగ్నల్ పడగానే సిగరెట్స్ త్రాగడం ఆపగలరు. అలాగే ఫాస్టన్ సీట్ బెల్ట్ సిగ్నల్ పడినపుడు బెల్టులు తప్పక వేసుకోవాలి. మీ ప్రయాణానికి ఎయిర్ ఇండియాను ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు" వెలువడ్డ అనౌన్స్‌మెంట్‌ను శ్రద్ధగా వింది కీర్తి.

❋ ❋ ❋

అర్ధరాత్రి 12. 30 గంటలు.

మద్రాసు ఎయిర్‌పోర్టులో బ్యాగేజీ చెకప్‌లు పూర్తయ్యాక ట్రాలీలో లగేజీ వేసుకుని తోసుకుంటూ లాంజ్‌లో నుండి ఎగ్జిట్ గేటు నుండి బైట పడింది కీర్తి. అక్కడ చాలా మంది తమ తమ వారి రాక కోసం ఎదురు చూస్తున్నారు. ట్రాలీ తోసుకుంటూ నడుస్తున్న కీర్తి కళ్ళు తన వారి కోసం వెదకసాగాయి.

'అమ్మా కీర్తీ!' తల్లి భాగ్యమ్మ గొంతు విని ట్రాలీని అటుగా తిప్పింది కీర్తి.

"ఏం తల్లీ ఎలాగున్నావమ్మా?" తండ్రి రాజారావు కూతురు తలపై చేయివేసి ఆప్యాయంగా నిమురుతూ ప్రశ్నించాడు.

"నే బాగానే ఉన్నాను నాన్నగారూ! మీరేమిటి ఇలా తగ్గిపోయారు. మళ్ళీ ఆరోగ్యం తిరగబోడిందా?"

'అబ్బే అదేం లేదమ్మా! నాకేం నిక్షేపంలా ఉన్నాను. అయినా మాకు నువ్వేం తక్కువ చేశావని?" చెమర్చిన కళ్ళతో అన్నాడు రాజారావు.

"కీర్తీ! ఆ అరబ్బీ దేశంలో అన్నమే లేదటే... అలా చిక్కిపోయావు?"

భాగ్యమ్మ కూతుర్ని అనురాగంగా తడుముతూ అడిగింది.


"అదంతేలేమ్మా! కన్నవాళ్ళ కళ్ళకు పిల్లలు అలాగే కనిపిస్తారు. మునుపటి కన్నా మూడు కిలోల బరువు పెరిగాను తెలుసా?"

"చాల్లేవే! ఏదో ముప్పై కిలోల బరువు పెరిగినట్టు!"

"అమ్మా మీరిద్దరే వచ్చారు. బావ రాలేదా?" చుట్టూ కలియజూస్తూ అడిగింది కీర్తి.

"బావా...! ఏదో అర్జెంటు పని ఉందని రాలేదు. ఇంటి వద్ద కలుస్తానన్నాడు. సరే నేను జీపు తీసుకుని వస్తాను. డ్రైవర్ జీపుతో సహా ఆ వైపు ఉన్నాడు" అని కీర్తికి మరో ప్రశ్న వేసే అవకాశం ఇవ్వకుండా కదిలాడు రాజారావు.

బావ రాలేదా? ఎందుకని? నన్నంతగా ప్రేమించి, నన్ను చూడకుండా ఒక్క రోజు కూడా ఉండలేని బావ రాలేదా?






"గుళ్ళూ-గోపురాలూ" కట్టించటం దేనికి?

"హుండీ" డబ్బులతో "హాయి"గా బ్రతకడానికి!

✻ ✻ ✻

"కట్టూ-బొట్టూ" ఎందుకు?

"లక్ష్మీదేవి"లా కనబడటానికి!

✻ ✻ ✻

ఊళ్ళోని "కుక్కలు" ఎప్పుడు "హడావుడి"గా తిరుగుతాయి?

ఊళ్ళో "పెళ్ళి" జరుగుతున్నప్పుడు!

✻ ✻ ✻

"రక్షకుడు" ఎందుకు?

"భక్షించడానికి!

✻ ✻ ✻

"బ్యాంకుల్లోని "డిపాజిట్లు" "కోట్లు" దాటాలంటే...?

వారానికోరోజు కౌంటర్‌లో "సినిమా తారల"ని కూర్చోబెట్టాలి!

✻ ✻ ✻

"దేశదిమ్మరి"కి నేస్తాలెవరు?

చెట్టూ-పుట్టా!

✻ ✻ ✻

"గయ్యాళి భార్య"కి "తోడు" ఎవరు?

కొంగుచాటు మొగుడు!

✻ ✻ ✻

"ధర్మపరుడు" ఎవరు?

చేసిన "అప్పు" తీర్చనివాడు!

✻ ✻ ✻

"నడిమంత్రపు సిరి" ఎవరిని వరిస్తుంది?

పిల్లికి "భిక్షం" పెట్టనివాడికి!

✻ ✻ ✻

ఆశ "నిరాశ"గా ఎప్పుడు మారుతుంది?

చేతికందనప్పుడు! ❃

నాలుగేళ్ళ విరామం తర్వాత నన్ను చూడాలనిపించలేదా? అతని మనసు నా మనసులా తహతహ పడలేదా?

ఏం జరిగింది? తను మారాడా? లేక నా తలరాత తిరగబడిందా?

ఇలా ఎన్నెన్నో ఆలోచనలు అనుమానాలు ఆమె మదిని సుడిగుండాల్లా చుట్టి వేధించసాగాయి.

కీర్తి ఇల్లు చేరే సరికి తెల్లారుజాము అయ్యింది.

అమ్మా, నాన్న, తను అంతా కలిసి లగేజీ లోపలకు తరలించారు. జీపు డ్రైవర్‌కు అద్దె వెయ్యి రూపాయలు ఇచ్చి పంపించేశాడు రాజారావు.

తెల్లారింది.

తెలిసినవారు, బంధువులు, స్నేహితులు అంతా వచ్చి కీర్తిని పలకరించి వెళ్తున్నారు. కానీ కిరణ్ మాత్రం రాలేదు.

ఎలాంటి వారినైనా సమూలంగా మార్చేసేదే కాలం.

కీర్తి మనసు వచ్చిపోయే వాళ్ళ మీద లేదు. ఆమె ఆలోచనలంతా కిరణ్‌పైనే సాగుతున్నాయి. ఎందుకిలా జరుగుతోంది?

తనేమైనా తప్పు చేసిందా? లేదే?

ఈ మధ్య కాలంలో బావ ఉత్తరాలు రాయడమూ మానేశాడు. అందుకు కారణం ఏదోలే అనుకుంది గానీ, ఇలాగని ఊహించలేక పోయింది. మనసు ప్రశాంతతను కోల్పోయింది. అప్పటికప్పుడు వెళ్ళి బావను నిలదీయా లనిపిస్తోంది.

మధ్యాహ్నం అయింది.

"లేమ్మా! లేచిరా! భోంచేద్దువుగానీ" భాగ్యమ్మ కూతురి చేయి పట్టుకుని లేవదీస్తూ అంది.

'నాకు ఆకలిగా లేదమ్మా...'

'ఏం? ఎందుకని?..."

"బావ ఏడి?"

"వస్తాడులేవే. నువ్వు లేచిరా."

"సూటిగా చెప్పమ్మా! అసలు ఏం జరిగింది?"


"చూడు కీర్తీ! మనపైనే మనకు భరోసా లేనపుడు ఒకరి భరోసాపై ఆశలు పెంచుకోవడం అవివేకం. ఎలా జరిగేది అలా జరక్క మానదు" అన్న భాగ్యమ్మ గొంతులో దుఃఖపు ఛాయల్ని గమనించకపోలేదు కీర్తి.

'అంటే?...'

"ఇక దాచటం ఎందుకు? బావ పెళ్ళి చేసుకున్నాడు. ఎప్పుడో కాదు. రెండు రోజుల క్రితమే. నువ్వొస్తున్నావని తెలిశాకే". కీర్తిని ఓదారుస్తూ చెప్పింది భాగ్యమ్మ.

అదిరిపడింది కీర్తి.

"బావ పెళ్ళి చేసుకున్నాడా? నేనేమైపోవాలను కున్నాడు? ప్రేమకు నీళ్ళొదిలాడా? ఎందుకు? నేనేం పొరపాటు చేశానని?" ఆగని దుఃఖం అమాంతంగా బైటపడడంతో భోరుమంది కీర్తి.



## ఎక్స్‌పోజింగ్ అంటే ఇష్టం

సెక్సీ క్వీన్ నేహా ధూపియాకు ఎక్స్‌పోజింగ్ అంటే భలే ఇష్టమట. 'జూలి' చిత్రంలో నేహా ఒక వేశ్యగా నటిస్తోంది. ఆ చిత్రంలో నేహాకు అందాలు ప్రదర్శించే అవకాశాలు పుష్కలంగా ఉండటంతో సంతోషంగా ఉంది. సినిమా అంటేనే గ్లామర్ ప్రపంచం, అయినా నాకు ఎక్స్‌పోజింగ్ చెయ్యడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. పైగా నాకు అలా ఒంపుసొంపులను ప్రదర్శించడంలో బోలెడు ఆనందం ఉందని ఒయ్యారాలుపోతూ చెప్పింది.

"జరిగిపోయినదానికి ప్రశ్నలెందుకు? అతని జీవితం అతని ఇష్టం. ఎవరూ ఎవరి అదుపాజ్ఞల్లో ఉండరమ్మా. తనే లోకం అనుకున్నావు నువ్వు. అంతమాత్రాన అన్నీ మనం అనుకున్నట్లు జరుగుతాయా?"

"అది సరేనమ్మా! ఎందుకు ఇలా చేశాడు? పెళ్ళికి ముందు నన్నెందుకు కాదనుకున్నాడో మీకేమైనా చెప్పాడా? అస్సలు మీరేమీ అనలేదా? అడగలేదా?"

"అడిగాం. కూతురి ఆశలు అడియాసలు అవుతుంటే మౌనంగా ఎలా ఉండగలం?"

"ఏమన్నాడు?"

"అదంతా ఏం చెప్పమంటావు?"

"నువ్వు చెప్పకుంటే నేనే వెళ్ళి అడుగుతాను" కన్నీటిని తుడుచుకుంటూ లేచింది కీర్తి.

"నువ్వెందుకే అక్కడికి?"

"నిజాలు తెలుసుకునేందుకు" అంటూ భాగ్యమ్మ వారిస్తున్నా వినకుండా సర్రున వెళ్ళిపోయింది కీర్తి.

✻ ✻ ✻

కిరణ్ ఇంటివైపు నడుస్తూనే ఆలోచించసాగింది కీర్తి.

ఎలాంటివాడు ఎలా మారిపోయాడు? చేసిన బాసలకు, చెప్పుకున్న ఊసులకు ఇంత త్వరగా చెల్లుచీటీ రాసేస్తాడా? మగబుద్ధి ఎక్కడికి పోతుంది? అసలు ఏమనుకున్నాడు తన గురించి? ఇదేనా ప్రేమకు అర్థం?

అడిగేయాలి, ఈ రోజు కడిగేయాలి. తనేం చేసినా చెల్లించుకోగలను అనుకున్నాడేమో?

ఓ కన్నెపిల్ల నమ్మకాల్ని ఇంత త్వరగా స్వార్థానికి అమ్మేస్తాడనుకోలేదు! ఎన్ని ఊహించుకుంది తను? ఎన్ని ఆశా సౌధాలను నిర్మించుకుని నవ్వుకుంది! ఆలోచిస్తూనే కిరణ్ ఇల్లు చేరుకుంది. లోనికెళ్ళే సరికి హాల్లో కూర్చుని ఉన్నాడు అతను.

'నువ్వా? ఎప్పుడొచ్చావు? రా... రా...!" కీర్తిని చూసి చాలా మామూలుగానే అన్నాడు కిరణ్.

అతను కంగారుపడకపోవడానికి కాదుగానీ అలా క్యాజువల్‌గా అతను ఏ తొట్రుపాటు లేకుండా పలకరించేసరికి ఆశ్చర్యపోయింది తను. ఓ నిమిషం నిశ్శబ్దం తనే గొప్ప నియంతననే గర్వంతో రాజ్యమేలింది!

"పెళ్ళి చేసుకున్నావట! నిజమా?" సూటిగానే ప్రశ్నించింది కీర్తి.

"పెళ్ళిలో అబద్ధపు పెళ్ళిళ్ళుంటాయా?" అదో రకంగా ఉంది అతని సమాధానం.

"ఎందుకు చేశావీ పని?" అరుస్తూనే అడిగింది కీర్తి.

"పెళ్ళెందుకు అని ప్రశ్నిస్తావేం?"

"అదే ఆ, పెళ్ళే ఎందుకు చేసుకున్నావని? నన్నెందుకు మోసం చేశావు అని?"

"ఇందులో మోసం ఏముంది? నిన్ను నెల తప్పించి తప్పుకున్నానా? లేదే! ముహూర్తాలు పెట్టాక మొహం చాటేశానా? లేదే! కట్నం డబ్బులు తీసుకుని కాదన్నానా? లేదే! ఎలా? ఏ విధంగా మోసం చేశానని?"

కిరణ్, కీర్తిల మధ్య జరుగుతున్న వాదోపవాదాలకు అతని భార్య గది నుండి బైటకొచ్చింది.

"నువ్వు లోనికెళ్ళి తలుపేసుకో" భార్యను గదమాయించడంతో ఆమె గదిలోనికెళ్ళి తలుపేసుకుంది.

"నన్ను నమ్మించలేదూ!" ఏడుస్తూ ప్రశ్నించింది కీర్తి.

"ఏమని?" సిగరెట్ వెలిగించుకుని పొగమేఘాలు సృష్టిస్తూ అడిగాడతను.

"ఎందుకు బావా ఇలా చేశావు? నేను కువైట్‌కు వెళ్ళే ముందు నిన్ను అడిగే కదా వెళ్ళాను! నువ్వేమన్నావు?... 'కుటుంబాన్ని ఆదుకోవడం ముఖ్యం. వెళ్లిరా. నీ కోసం ఎదురుచూస్తుంటాను' అనలేదూ!? ఆ భరోసా మీదే కదా అందర్నీ వదిలి కష్టాలన్నీ తీరాక కోరుకున్నవాడు దక్కుతాడనే ధైర్యంతోనే కదా వెళ్ళింది" మితిమీరి ఆవేశంతో అంది కీర్తి.

## నా సత్తా చూపుతా!

ఊర్మిళా మాటోండ్కర్ 'భూత్' సినిమా హిట్ అవడంతో ఆమెకు డిమాండ్ విపరీతంగా పెరిగిపోయింది. దీనితో నటనకు బాగా అవకాశం ఉన్న ఓ పాత్ర ఆమెను వరించింది. గత సంవత్సరం ప్రపంచాన్ని కుదిపేసిన వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై దాడిని ఈ చిత్ర ముఖ్య కథగా ఎంచుకొని బాలీవుడ్ దర్శకుడు తనూజ చంద్ర ఊర్మిళతో ఓ ఆంగ్ల చిత్రాన్ని తియ్యనున్నాడు. ఈ చిత్రంలో ఊర్మిళ ముస్లిమ్ యువతి పాత్రను పోషిస్తోంది. ఇందులో ఊర్మిళ సిక్కు యువకుని ప్రేమలో పడుతుంది. వారిద్దరూ ఆ సమయంలో వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ఉన్న ఉద్యోగస్తులుగా ఉంటారు. సబ్జెక్ట్ అద్భుతంగా ఉండటంతో ఊర్మిళ నా సత్తా చూపుతానని సవాల్ చేసి మరీ చెబుతోంది.



## వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు!



* బయటకు వెళ్ళేటప్పుడు తప్పకుండా వెంట గొడుగు వుంచుకోవాలి. వర్షపు నీళ్ళ వల్ల రోడ్లపై గాజుపెంకులు, సూదులు వచ్చి చేరుతాయి. ఇవి కంటికి కనిపించకపోవడం వల్ల కాళ్ళకు గుచ్చుకునే ప్రమాదం ఉంది. కాబట్టి చెప్పులు లేకుండా బయటకు వెళ్ళకూడదు.
* వర్షాకాలంలో అనువైన చెప్పులనే ధరించాలి. రబ్బరు చెప్పులు వేసుకోవడం వల్ల బురద పడే అవకాశం ఉంటుంది. కాబట్టి సింథటిక్ చెప్పులు, కాన్వాస్ బూట్లు ధరించడం మంచిది.
* వర్షం పడేటప్పుడు చెట్ల దగ్గర నిలబడకూడదు. పిడుగులు పడే అవకాశం ఉంటుంది. కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌పార్మర్‌లు ఉండే చోట్లకు వెళ్ళకూడదు.
* చిరుజల్లులు పడుతున్నప్పుడు ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి పడిపోయే అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్తగా డ్రైవ్ చేయాలి.
* వర్షంలో తడిచినప్పుడు ఇంటికి రాగానే తల తుడుచుకుని ఏదైనా ఉపశమనాన్ని ఇచ్చే పౌడర్ రాసుకోవాలి.
* అమృతాంజన్ లాంటి లేపనాన్ని నుదుటికి, ఛాతీకి రాసుకోవాలి. జలుబు, తలనొప్పి రాకుండా కాపాడుకోవచ్చు.
* ఈ కాలంలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి.
* ఎప్పుడూ వేడి వేడి ఆహారాన్ని తినాలి.

**- టి. మహీపాల్**

"నిజమే! ఎదురు చూస్తుంటాను అన్నానే గాని వెళ్ళిరా పెళ్ళి చేసుకుందాం అనలేదే" అతనూ విసురుగానే సమాధానం చెప్పాడు.

"నువ్వు లాయరుగా ప్రాక్టీసు పెట్టాల్సింది. తల్లిని బిడ్డను కూడా అవలీలగా విడదీయగలవు. ఈ డొంక తిరుగుడు సమాధానాలు కాదు నాక్కావలసింది. చెప్పు... నన్ను కాదని వేరే అమ్మాయిని ఎందుకు చేసుకున్నావు? అదీ నేను ఇండియా రావడానికి రెండు రోజుల ముందే హడావుడిగా ఎందుకు చేసుకున్నావు?"

"సరే! ఇంతగా అడుగుతున్నావు కాబట్టి చెప్పక తప్పదు. ఒక్క నిమిషం ఆగు" అని వడివడిగా లోనికెళ్ళి కాసేపటి తర్వాత కొన్ని న్యూస్ పేపర్లతో సహా వచ్చి...

"ఇవిగో! ఇవి చదువు నీ ప్రశ్నలకు, సందేహాలకు సమాధానాలు ఇవే చెబుతాయి..." కీర్తి ముందుకు విసిరేశాడు ఆ పేపర్లని. నేలపడ్డ ఆ పేపర్లను అందుకుని ఒక్కొక్కటీ చదవసాగింది.

"అరబ్బుల చేతిలో అతివ మానభంగం..."

"ఓ అమాయకురాలి మానం కథ..."

"కన్నెపిల్ల కన్నీటి చరితం..."

"మరో ఎడారి దౌర్జన్యం..."

"కువైట్ గడ్డకూ మహిళ బలి..."

ఇలా... మరెన్నో హెడలైన్స్‌లో ఎన్నో వార్తలున్నాయి ఆ పేపర్లలో. అటు ఇటుగా అన్ని వార్తలు చెబుతున్నవి కువైట్ లేదా గల్ఫ్‌లో మహిళలు ఏ విధంగా దౌర్జన్యానికి గురవుతున్నారు అని.

కళ్ళు తిరిగినంత పనైంది కీర్తికి. అంటే కిరణ్ ఉద్దేశం నేను చెడిపోయాననా?

ఆ వార్తా పత్రికల కథనంలో నా కథ కూడా ఉందనా? అందుకేనా తను మరో అమ్మాయిని చేసుకుంది? నా మీద నమ్మకం కోల్పోయాడన్న మాట. తనలో ఎన్ననుకుంటే ఏం లాభం అని ఆ మాటే పైకి అడిగింది.

"ఈ కథల్లో వెలుగులోకి రాని నా కథా ఉందనా నీ అభిప్రాయం?"

"నేననలేదే!?"

"మరెందుకు చూపించావీ పేపర్లన్నీ?"

"అది నువ్వే అర్థం చేసుకోవాలి".

"నేను చెడిపోయినదాన్ని. అంతేనా నీ ఉద్దేశ్యం?"

"చెడావో, చెడగొట్టబడ్డావో నీకే తెలియాలి".

"విదేశాలకు ఆర్థిక పటుత్వానికి వెళ్ళే వాళ్ళంతా అలాంటి వారేనా?"

"అందరూ కాకపోవచ్చు. కొందరున్నారు. ఆ అందరిలో నీవెందుకు ఉండకూడదు?"

"ఉన్నానని గ్యారంటీ ఏమిటి?"

"సాక్ష్యాలు కావాలా?"

"ఇది కోర్టు కాదు. మనిద్దరి మధ్యా కేసులూ నడవడంలేదు. కోర్టు శిక్ష వేస్తే ఆ శిక్ష శరీరానికి సంబంధించింది. మనసు అంతరాత్మ సాక్షిగా శిక్ష వేస్తే అది మానసికంగా చచ్చేంతవరకు వేధిస్తూనే ఉంటుంది. మొదటి దాంట్లో కొన్నేళ్ళకు బైటపడవచ్చు. రెండోదాంట్లో ఆఖరి శ్వాస వరకూ బైటపడే అవకాశం లేదు".

"కీర్తీ..."

"ఎస్.... కీర్తినే... ఈ కీర్తి ఎప్పటికీ 'కీర్తి'గానే బతుకుతుందిగానీ ఏ అపకీర్తీ తెచ్చుకోదు. వెళ్ళమని డబ్బు సంపాదించమని వెన్నుతట్టి పంపింది నువ్వే. వెళ్ళొచ్చాక నేనెన్నో వాడిని? అని పరోక్షంగా అడుగుతోందీ నువ్వే. దేశంకాని దేశంలో, భాష కాని భాషల మధ్య ఈ నాలుగేళ్ళూ నేనెంత నరకయాతన పడ్డానో తెలుసా?

సుఖంగా నిద్రపోయిన రాత్రులకంటే నిద్రపోని రాత్రులు ఎన్నో తెలుసా? అనుక్షణం అమ్మా నాన్నా, నువ్వూ గుర్తొస్తుంటే.... భగవాన్! త్వరగా నన్ను ఈ ఇబ్బందుల నుండి గట్టెక్కించమని ఎన్నిసార్లు ప్రార్థించుకున్నానో తెలుసా? ఎంత పెద్ద మనసు బావా నీది? ... ఆ...!

ఓ విషయం చెప్పనా? నీకు పెళ్ళాం దొరికినట్టే నాకు మొగుడూ దొరక్కపోడు. ఛ... ఛ... ఇదంతా తల్చుకుంటే నీకూ నాకూ పెళ్ళి జరక్కపోవడమే మంచిదయిందనిపిస్తోంది. జరిగే ఉంటే ఇంకెంతగా వేధించేవాడివో? ఇప్పుడు నాకెలాంటి బాధా లేదు. నీలాంటి మానవత్వం లేని మనిషి బారిన పడనందుకు ఎంతగానో ఆనందిస్తున్నాను.

చివరగా ఓ మాట!

ప్రేమకు అర్థం, నమ్మకానికి పరమార్థం నీ జీవితకాలంలో అయినా తెలుసుకునేందుకు ప్రయత్నించు..."అపరకాళిలా గర్జించి అక్కడి నుండి వచ్చేసింది కీర్తి.

తుఫానులా వెళ్ళిపోతున్న ఆమెవైపే చూస్తుండిపోయాడు కిరణ్. ఆకలికి, అవసరానికి, నిస్సహాయతకు, అసహాయతకు తేడా మనం తెలుసుకోనంత కాలం ఈ సమాజంలో కీర్తి, కిరణ్‌ల వంటి ఎన్నో కథలు పునరావృతం అవుతూనే ఉంటాయి. ❋